## పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నాగర్‌కర్నూల్, మార్చి 5: హైదరాబాద్‌లోని బేగంపేట, రామంతాపూర్ పబ్లిక్ స్కూల్‌లో 1వ తరగతి డేస్కాలర్ ప్రవేశం కోసం నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమాధికారి కమలాకర్‌రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారి వార్షిక ఆదాయం రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల వారి ఆదాయంరూ. 2 లక్షలకు మించకుండా ఉండాలన్నారు. 2017 జూన్ 1 నుంచి 2018 మే 31వ తేదీ మధ్య జన్మించిన వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాకు కేటాయించిన 6 సీట్లకు గాను మూడు సీట్లు చెంచు విద్యార్థులు, రెండు లంబాడీ విద్యార్థులకు, ఒకటి ఇతర గిరిజన కులాల విద్యార్థులకు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈనెల 11వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా కలెక్టర్ సమీకృత భవనంలోని ఎఫ్ 27 గిరిజన సంక్షేమశాఖాధికారి కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు. ఈ నెల 14న ఉదయం 11 గంటలకు మన్ననూర్ గిరిజన సహాయ సంక్షేమ శాఖాధికారి కార్యాలయంలో లక్కీడీప్ ద్వారా విద్యార్థుల ఎంపిక ఉంటుందన్నారు. అర్హులైన గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాని పేర్కొన్నారు.

## 7 నుంచి ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



ఉమామహేశ్వరస్వామి ఆలయం

కోడేరు, మార్చి 5: మండల కేంద్రంలోని ఉమామహేశ్వరస్వామి ఆలయ 14వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. శివశ్రీడాక్టర్ ఎం. విశ్వనాథశాస్త్రీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 6:30గంటలకు శివసంకల్పం, గణపతిపూజ, అఖండదీపారాధన, పుణ్యావచనం, శ్రీజగద్గురు పంచాచార్య, పనగ్రహ కళశస్థాపన రక్షాబంధనం, అగ్నిప్రతిష్ఠ, శుక్రవారం ఉదయం 8గంటల నుంచి గణపతిపూజ, ఆవాహిత సర్వదేవతాపూజ, మూలమూర్తులకు పంచామృతాభిషేకం, ఉమా మహేశ్వరస్వామికి అష్టోత్తర శత కుంబకళశాభిషేకం, అలంకారం, రుద్రహోమం, సాయంత్రం 6గంటలకు ఆరాధన, రాత్రి 12గంటలకు స్వామివారికి మహారుద్రాభిషేకం, శనివారం ఉదయం 11: 30 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాలకు భక్తుల అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## గుండాల ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన ఎస్సై



గుండాలలోఉ త్సవాల ఏర్పాట్లుప రిశీలిస్తున్న ఎస్సై రవి

వెల్దండ, మార్చి 5 : మండలలోని గుండాల గ్రామంలో ఈనెల 7 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అధికారులు చర్యలు చేపట్టారు. మంగళవారం గుండాల ఆలయాన్ని వెల్దండ ఎస్సై రవి ఆలయ అర్చకులు శివకుమార్, సభ్యులు అరుణ్, రామాచారితో కలిసి పరిశీలించి ఏర్పాట్లపై ఆరాతీశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా దుకాణ సముదాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పార్కింగ్, నీటివసతి మెరుగుపర్చాలని ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## శ్రీశైలానికి తరలిన శివ మాలధారులు



నర్సింహాపురంను ంచిశ్రీశై లానికికా లినడకనబ యలుదేరినశి వస్వాములు

కొల్లాపూర్, మార్చి 5 : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని నర్సింహాపురానికి చెందిన శివ మాలధారులు మంగళవారం కాలినడకన శ్రీశైలం పుణ్యక్షేత్రానికి తరలివెళ్లారు. గ్రామానికి చెందిన మల్లయ్య నేతృత్వంలో శివస్వాములు ఆలయంలో ఇరుముడి కార్యక్రమం అనంతరం ఇద్దరు స్వాములు శివుడి వేషాధారణలో శ్రీశైలానికి పయనమైయ్యారు.

## నేటి నుంచి శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 5 : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం నుంచి శ్రీశైలక్షేత్రానికి ప్రత్యేక బస్సులు నడిపించనున్నట్లు నాగర్‌కర్నూల్ డిపో మేనేజర్ దేవరాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 9వ తేదీ వరకు నాగర్‌కర్నూల్ డిపో నుంచి 20 ప్రత్యేక బస్సులు నడిపించనున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీ అధికంగా ఉంటే బస్సుల సంఖ్య పెంచుతామని పేర్కొన్నారు.

## ఎల్లూరులో తాగునీటి ఎద్దడి




ఎల్లూరులో గ్రామ పంచాయతీ ట్యాంకర్‌తో నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

కొల్లాపూర్,మార్చి 5: మండలంలోని ఎల్లూరులో తాగునీటి ఎద్దడి నెలకొంది. కిలోమీటరు దూరంలో ఉన్న మిషన్ భగీరథ ప్లాంట్ నుంచి ఎల్లూరు గ్రామం వరకు ఉన్న పైప్‌లైన్ దెబ్బతినడంతో తాగునీటి సరఫరా నిలిచి పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా గ్రామంలో తాగు నీటి సమస్యను తీర్చేందుకు మంగళవారం ట్యాంకర్‌ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నట్లు గ్రామ ప్రత్యేకాధికారి ఎంపీవో మనోహర్ తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో సాగు, తాగునీటి సమస్య లేకుండేదని కాంగ్రెస్ పాలనతో ముందు చూపు లేకపోవడంతో ఎండలు ముదురక ముందే తాగునీటి సమస్య తలెత్తిందని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు దేవని కుమార్‌మాదిగ ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత మిషన్ భగీరథ అధికారులు స్పందించి వెంటనే పైప్‌లైన్ మరమ్మతు చేసి తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్నకలె క్టర్‌ఉ దయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, మార్చి 5: పార్లమెంట్ ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సెక్టోరల్ అధికారులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలను జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించేందుకు సెక్టోరల్ అధికారులు భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి సమర్ధవంతంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి సౌకర్యాలపై కార్యాచరణ రూపొందించాలని, పోలింగ్ పూర్తయ్యాక ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్‌కు తెచ్చే వరకు పూర్తి బాధ్యత సెక్టోరల్ అధికారులదేన్నారు. ప్రస్తుతం సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మౌళిక సదుపాయాలపై నివేదిక కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలన్నారు. ఎన్నికల మార్గదర్శకా లు, నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, సంబంధిత అధికారులకు కేటాయించిన విధులు, నియమ నిబంధనలను తూచ తప్పకుండా పాటించి ఉన్నతాధికారులకు తగిన సమాచారం అందించాలని సూచించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృ ష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం సెక్టోర ల్ అధికారులు తమ సమస్యలను జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురాగా వాటిని సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు కేటాయించిన బాధ్యతలను పాటించాలని ఆదేశించారు. డిప్యూటీ సీఈవో గోపాల్‌నాయక్, సెక్టోరల్ అధికారులకు ఎన్నికల్లో నిర్వహించాల్సిన అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, ఏవో చంద్రశేఖర్, గోపాల్‌నాయక్ పాల్గొన్నారు.

# కనులపండువగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

కల్వకుర్తి, మార్చి 5 : స్థానిక సుభాష్‌నగర్ కాలనీలో వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం బ్రహ్మోత్సవాలు కను ల పండువగా ప్రారంభమయ్యాయి. మూడురోజుల పాటు నిర్వహించనున్న బ్రహ్మోత్సవా ల్లో భాగంగా తొలిరోజు మంగళవారం స్వా మిని సుప్రభాతంతో అభిషేకాలు చేశారు. భగవద్గీత, విష్ణుసహస్త్ర నామపారాయణం చేశా రు. వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో ముగ్గులపోటీలు, ఆటలపోటీలు నిర్వహించారు. సాయంత్రం సాయిభజనలు, పద్మాలయ ఆచార్య ఆధ్వర్యంలో సంకీర్తన విభావరి అనంతరం స్వామివారికి ఎదుర్కోళ్లు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ కల్వ మనోహర్, వాసవీక్లబ్ రమేశ్, రాజేందర్, శ్రీనివాస్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

పెద్దకొత్తపల్లి, మార్చి 5: మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాసవీ కన్యకాపరమేశ్వరీ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మంగళవారం భజన సంకీర్తనల మధ్య ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.



విగ్రహాలనుఊ రేగింపుచేస్తు న్న దృశ్యం

# వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి సారించాలి

- కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి




మాట్లాడుతున్నకేవీ కేకో ఆర్డినేటర్ప్రభాకర్‌రెడ్డి

బిజినేపల్లి, మార్చి 5: రైతులు వ్యవసాయంతోపాటు అనుబంధ రంగాలపై దృష్టి పెట్టి ముందుకుసాగాలని కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పాలెం గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సమగ్ర వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డ్ ఆర్థికసాయంతో నాగర్‌కర్నూల్ జిల్లాలోని రైతులకు వర్షాధార పరిస్థితులను అనుసరిస్తూ వ్యవసాయంతోపాటు అనుబంధ రంగాలైన గొర్రెలు, కోళ్ల పెంపకం, పెరటి తోటలు, వర్మీకంపోస్టు వంటివాటి తయారీతో ఏడాదిలో అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. దాదాపు 2.5 ఎకరాల్లో రూ. 2 లక్షల వరకు ఆదాయం పొందవచ్చన్నారు. చిన్న, సన్నకారు రైతులు వీటిపై దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా సమగ్ర వ్యవసాయంలో పాటించాల్సిన పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ప్రగతి, నాబార్డ్ డీడీఎం షణ్ముఖచారి, రాజశేఖర్, శైలా, రామకృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా స్వ పరిపాలన



విద్యార్థులకుబ హుమతులుఅం దజేస్తున్న ఎంఈవో బాసునాయక్

కల్వకుర్తి, మార్చి 5 : మండలంలోని పంజుగుల యూపీఎస్‌లలో మంగళవారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవో బాసునాయక్ హాజరై ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంఈవో చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎల్లయ్యగౌడ్, భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు గణేశ్, ప్రగతి ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ ఆరీఫ్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో సేవలందించాలి

- శ్రీశైలం ఈవో పెద్దిరాజు

శ్రీశైలం, మార్చి 5 : శ్రీశైల మహా క్షేత్రం బ్రహ్మోత్సవాలకు తరలి వస్తున్న భక్తులకు చిత్తశుద్ధితో సేవలందించాలని ఈవో పెద్దిరాజు ఆలయ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు మంచినీరు, అల్పాహారం, వైద్యసేవల్లో ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం 10 ఉచిత బస్సులను ఏర్పాటు చేసిందన్నారు. ఈ బస్సులు క్షేత్ర పరిధిలోని కైలాసద్వారం, హటకేశ్వరం, సాక్షి గణపతి, పాలధార, పంచధార, టోల్గేట్, టూరిస్ట్‌బస్టాండ్, గణేశసదనం, పార్కింగ్ ప్రదేశాల నుంచి భక్తులకు అందుబాటులో ఉంటాయని చైర్మన్ చక్రపాణిరెడ్డి తెలిపారు.

### పోలియో రహిత సమాజ్యాన్ని నిర్మించేందుకు కృషి

లింగాల, మార్చి 5 : పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని డబ్ల్యూహెచ్‌వో టీం సభ్యురాలు సృజన అన్నారు. అంబట్‌పల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పోలియో ఇంటింటి సర్వేను డబ్ల్యూహెచ్‌వో టీం పరిశీలించింది. కార్యక్రమంలో వైద్యాధికారి అనిల్, పాల్గొన్నారు.

### కోడేరులో..

కోడేరు, మార్చి 5 : ఈనెల 3నుంచి నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం ముగిసినట్లు కోడేరు పీహెచ్‌సీ వైద్యాధికారి దశరథం తెలిపారు. మంగళవారం ఆయన పల్స్ పోలియో ఇంటింటి కార్యక్రమాన్ని పరిశీలించి, అనంతరం రికార్డులను పరిశీలించారు.

# పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

- జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి రమేశ్



రైతులతో మాట్లాడుతున్నజి ల్లాప శుసంవర్ధక శాఖఅధి కారి రమేశ్

తిమ్మాజిపేట, మార్చి 5 : పశువులు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి మూడు నెలలకోసారి వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేశ్ సూచించారు. మంగళవారం మండలంలోని గొరిటలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులు పశువుల ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలన్నారు. పాడి రైతులు సమీకృత దాణ వేస్తే పాల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. కేంద్రప్రభుత్వం దివ్యాంగులు, మైనారిటీలకు పీఎంఈజీపీ పథకం ద్వారా 25 నుంచి 35 శాతం సబ్సిడీతో రుణాలు అందజేస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అప్పాజిపల్లి, గొరిట, ఆవంచలో మొత్తం 785 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యులు శ్రావణి, శివరాజ్ పాల్గొన్నారు.

### గాలికుంటు నివారణ టీకాలు పంపిణీ

తాడూరు, మార్చి 5 : మండలంలోని ఆకునెల్లికుదురు, నాగుదేవ్‌పల్లిలో మంగళవారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా జేవీవో రమేశ్ మాట్లాడుతూ ప్రస్తుతం పశువులకు గాలి కుంటు వ్యాధి సోకుతుందని, ముందస్తుగా నివారణ టీకాలను వేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 741 పశువులకు టీకాలను వేశారన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేశ్, జ్ఞానయ్య, మల్లేశ్, మధు, నిరంజన్ పాల్గొన్నారు.

## మహిళల హక్కులపై అవగాహన



బొమ్మనపల్లిలో మాట్లాడుతున్నఏసీ డీపీవో కమల

అచ్చంపేటరూరల్, మార్చి 5: మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బొమ్మనపల్లిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళా హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హింస రహిత సమాజం కోసం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటమ్మ, సూపర్‌వైజర్ రాధిక, సరోజ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

### మహిళ సంఘం ఆధ్వర్యంలో

అచ్చంపేట రూరల్, మార్చి 5 : దుర్గాభవానీ ఆరెకటిక మహిళా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జాతీయ ఆరెకటిక ఆలిండియా కార్యదర్శి బాలాజీ హాజ రై మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మీబాయి, ఝాన్సీ బాయి పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన ఉండాలి

పెద్దకొత్తపల్లి, మార్చి 5: బాల్య వివాహాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని చైల్డ్ లైన్ ఆర్గనైజర్ కవిత, మల్లేశ్వర్ అన్నారు. మంగళవారం మండలంలోని సాతాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై చైల్డ్ లైన్ ఆధ్వర్యంలో విద్యార్థులకుఅవగాహన కల్పించారు. సోషల్ మీడియా, సెల్‌ఫోన్లకు ఆడపిల్లలు దూరంగా ఉండాలని వారు సూచించారు.

## కారు-బైకు ఢీకొని ఒకరు మృతి



పల్టీకొట్టిన కారు

ఊర్కొండ, మార్చి 5 : కారు-బైకు ఢీ కొని ఒకరు మృతి చెందిన ఘటన చోటుచేసుకున్నది. ఊర్కొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎన్నెడ్ల జంగారెడ్డి (65) మంగళవారం సాయంత్రం తనసొంత పనిమీద మిడ్జిల్ వెళ్లి తిరుగు ప్రయాణంలో బోయిన్‌పల్లి గ్రామ సమీపంలో లారీని ఓవర్‌టేక్‌చేయబోయి ఎదురుగా వస్తున్నకారును ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## రేషన్ బియ్యం పట్టివేత

బిజినేపల్లి, మార్చి 5: మండలంలోని మంగనూర్ గ్రామంలో మంగళవారం పోలీసులు రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. పోలీసుల కథనం మేరకు గ్రామానికి చెందిన సైదులు గ్రామంలోని రేషన్‌కార్డుదారుల నుంచి కిలో రూ.10 చొప్పున 6 క్వింటాళ్ల బియ్యాన్ని కొనుగోలు చేసి ఓ ఇంట్లో నిల్వ ఉంచాడని విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో కలిసి దాడులు నిర్వహించి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీనిపై సైదులును విచారించగా తాను పందుల కోసం బియ్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపాడని ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు. పట్టుబడ్డ బియ్యాన్ని బిజినేపల్లిలోని రేషన్ దుకాణంలో అప్పగించి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి రామ్మోహన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం..

తిమ్మాజిపేట, మార్చి 5 : మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు ఏఎస్సై ప్రిస్కిల్లా తెలిపారు. ఏఎస్సై కథనం మేరకు తిమ్మాజిపేటకు చెందిన శ్రీనివాసు లు (56) గత నెల 28న ఇంట్లో నుంచి బ యటకు వెళ్లి తిరిగి రాక పోవడంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇండ్లలో వెతికినా అతని జాడ తెలియలేదు. కుమారుడు ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేశారన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు..

కల్వకుర్తి రూరల్, మార్చి 5 : పట్టణంలోని ఏడు పరీక్షా కేంద్రాల్లో మంగళవారం ఇంటర్ సెకండీయర్ మూడోపరీక్ష ప్రశాంతంగా కొనసాగింది. ప్రభుత్వ జూనియర్ కళాశా ల, వైఆర్‌ఎం, ఎంజేపీ కల్వకుర్తి, ఎంజేపీ ఊర్కొండ, కృష్ణవేణి, న్యూఎరా కళాశాల లో 1,322 మంది విద్యార్థులకు గానూ 39 మంది గైర్హాజరు కాగా 1,281 మంది విద్యార్థులు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సురేందర్‌రెడ్డి తెలిపారు. కాగా ఇద్దరు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినట్లు పేర్కొన్నారు.

## ఇద్దరు గైర్హాజరు ..

తిమ్మాజిపేట, మార్చి 5 : మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రంలో మంగళవారం జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు ఇద్దరు విద్యార్థులు గైరాజరైనట్లు పరీక్షల నిర్వహణాధికారి వెంకన్న తెలిపారు. పరీక్షా కేంద్రంలో గణితం, బాటనీ, సివిక్స్ పరీక్షలకు 132 మంది విద్యార్థులు రావాల్సి ఉండగా 130 హాజరయ్యారన్నారు.

## ఉద్యోగాలు మేమిచ్చాం అనడం విడ్డూరం..

వెల్దండ, మార్చి 5 : కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేపట్టిన ఉద్యోగ నియామకాలకు సీఎం రేవంత్‌రెడ్డి నియామక పత్రాలు అందజేసి ఉద్యోగాలు మేమిచ్చామనడం విడ్డూరంగా ఉందని బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు యాదగిరి అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ 6గ్యారెంటీల్లో ఉన్న యువవికాసం పథకం అమలుచేయని సీఎం ఉద్యోగాలు ఇచ్చామంటే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. సమావేశంలో శేఖర్, అశోక్, శ్రీను, గణేశ్, రవికుమార్, మహేశ్, శ్రీను ఉన్నారు.

## ఓటుహక్కుపై అవగాహన

కల్వకుర్తి, మార్చి 5 : పట్టణంలో బీసీ గురుకుల బాలుర పాఠశాలలో మంగళవారం నెహ్రూ యువకేంద్రం, ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓటుహక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఆరీఫ్, గణే శ్, ఉపాధ్యాయులు నాగరాజు పాల్గొన్నారు.

## పాలబిల్లులు చెల్లించాలి

కల్వకుర్తి రూరల్, మార్చి 5 : పాడిరైతులకు ప్రతినెలా పాలబిల్లులను చెల్లించి ఆదుకోవాలని పాల ఉత్పత్తిదారు ల సంఘం మాజీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పాడి రైతులు మంగళవారం ప్రభుత్వాన్ని కోరారు. గత రెండు నెలలుగా పాలబిల్లులు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## తప్పుడు వార్తలు రాస్తే పరువు నష్టం దావా

కొల్లాపూర్, మార్చి 5: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై తప్పుడు వార్తలు రాస్తే పరువు నష్టం దావా వేస్తామని బీఎస్పీ తాలూకా అధ్యక్షుడు బొల్లి కురుమయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. ప్రవీణ్‌కుమార్ బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు వచ్చిన తప్పుడు ప్రచారాన్ని ఆయన ఖండించారు.

## 8న సుబ్రమణ్యస్వామి ఆలయంలో పూజలు

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 5 : జిల్లా కేంద్రంలోని ఎర్రగడ్డ కాలనీలోని సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఈనెల8న మహాశివరాత్రిని పురస్కరించుకొని ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు వెంకటేశ్వరశర్మ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు శివపార్వతుల కల్యాణం, రాత్రి 12 గంటలకు స్వామి వారికి రుద్రాభిషేకం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## గౌడ సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 5 :ఉస్మానియా యూనివర్సిటీలో మంగళవారం గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు రామారావుగౌడ్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీతో పాటు జిల్లాకమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణగౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా సోమ ప్రగతిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా శశికళగౌడ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వెంకటస్వామి, శ్రీధర్‌గౌడ్, యుగేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

### ఎంపికపై హర్షం

పెద్దకొత్తపల్లి, మార్చి 5: మండలంలోని చెన్నపురావుపల్లికి చెందిన నారాయణగౌడ్ జైగౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడంపై మండల అధ్యక్షుడు స్వామిగౌడ్ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## శివస్వాములకు పండ్లు పంపిణీ

అచ్చంపేట రూరల్, మార్చి 5: రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీశైలం పాదయాత్రగా వెళ్తున్న శివ స్వాములకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మహబూబ్‌అలీ, ప్రధాన కార్యదర్శి శంకర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

కొల్లాపూర్, మార్చి 5: మండలంలోని అమరగిరిలో పీజీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వారంరోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిబిరం మంగళవారం ముగిసింది. కార్యక్రమంలో జి.సంతోష్‌కుమార్, బోధన,బోధనేతర సిబ్బంది, వాలంటీర్లు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.